హైదరాబాద్ వార్త



రథోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఘనంగా రమాసహిత సత్యనారాయణస్వామి రథోత్సవం

ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి ఆలయ వార్షిక బ్రహోత్మవ్సాలు ఆదివారంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా గత గురువారం నుంచి ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటి ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి విజయభారతి, శంకర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూస సత్తయ్య, ఎ.జగదీష్‌కుమార్, జి.విజయభాస్కర్, ముత్యాల బాబురావు, కె. అశోక్, కె.అంబిక తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శనివారం రాత్రి రథోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం జరిగన రథోత్సవంలో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సేవాకాలం, బలిహరణం, తీర్థప్రసాద గోష్టి, గరుడ వాహనసేవ నిర్వహించారు. శనివారం ఉదయం సేవాకాలం, ఆరగింపు, ప్రసాద వినియోగం, హోమం, బలిహరణము,శ్రీ సుదర్శన నారాసింహాఇష్టి, ఆరోగ్య, ఐశ్వర్యం, హోమం, బలిహరణం, శ్రీవారి గజవాహన రథోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం సేవాకాలం, హోమం, బలిహరణం,మహాపూర్ణాహుతి, అష్టోత్తర శతకళశాభిషేకం, శ్రీపుష్పయాగం, ద్వాదశ ఆరాధన, చంద్రప్రభ వాహనసేవ, అనతంరం దేవతా విసర్జన, శ్రీస్వామివారికి డోలోత్సవం, పండిత సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తార్నాక, మార్చి 16 ప్రభాతవార్త : నగరాభివృద్ధికి తోడ్పడే జీహెచ్‌ఎంసీ, జలమండలి ఉద్యోగులకు... కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. శాంతినగర్‌లో రూ. 18 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, రూ.24.85 లక్షల వ్యయంతో మెట్టుగూడ దూద్‌బావి వద్ద కమ్యూనీటీ హాల్ అదనపు ఫ్లోర్‌ను కిషన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల సంఘాల సమావేశాలు లేదా చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకునేందుకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాళ్లు నిర్మించుకున్నామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న జీహెచ్‌ఎంసీ, జలమండలి సంస్థలు కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి వచ్చాయన్నారు. నిధుల కొరతతో పౌర సౌకర్యాలు మెరుగుపర్చలేని స్థితిలో ఉన్నాయి. దురదృష్టవశాత్తు హైదరాబాద్‌లో చిన్న చిన్నపనులకు టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు ముందుకు రాలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. సికింద్రాబాద్‌లోఉన్న బస్తీలు, గౌలిగూడ, ఖైరతాబాద్‌లో ఉన్న బస్తీలనూ పట్టించు కోవాలన్నారు.నేడు లక్షర్ నిధుల కొరతతో ఇబ్బంది పడుతోందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రాంత అభివృద్ధికి, హైదరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి బిజెపి తరఫున పోరాటం చేసి, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, నాయకులు వంజరి రమేష్, బండ శివారెడ్డి, కందాడి నాగేశ్వర్ రెడ్డి, ఉపేందర్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్, పోచయ్య యాదవ్, మల్లికంటి వీరన్న, కొన్నె సంపత్, సుక్క గణేష్ ముదిరాజ్, భిక్షపతి, రామువర్మ, కారుణాకర్, ప్రకాష్ గౌడ్‌తో పాటు డీసీ సుభాష్‌రావు, డిఈ సానిటేష్ వేణు, డిఈ ఎలక్ట్రికల్ ప్రసన్న, డిఈ సువర్ణ, డిజీపీ, డీజీఎం సరిత, వేణుతో పాటు పలువురు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంతా మా ఇష్టం ..!

* టికెట్ కంటే..స్నాక్స్‌కే ఎక్కువ ..
* నగరంలోని మల్టీప్లెక్స్‌లలో అడ్డగోలు దోపిడీ
* తినుబండారులకు ఇష్టానుసారంగా రేట్లు
* ఏది కొనాలన్నా రూ. 100 నుంచి రూ. 300 చెల్లించాల్సిదే
* ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న యజమానులు
* చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు కొలతల శాఖ

హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త: నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన రామకృష్ణ ఆదివారం తనతోపాటు మరో ఇద్దరు కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట్‌లోని ఓ మల్టీప్లెక్స్ థియేటర్‌కు సినిమా చూడానికి వెళ్లారు. విరామ సమయంలో కుటుంబసభ్యులకోసం స్నాక్స్ తీసుకుందామని క్యాంటీన్‌కు వెళ్లగా ఒక్క పాప్‌కార్న్‌కు రూ. 260, ఒక్కో కూల్‌డ్రింక్‌కు రూ. 250, రెండు సమోసాలకు రూ. 100 చొప్పున ఇలా ముగ్గురికి తీసుకోగా సుమారు వెయ్యి దాటింది. దీంతో అసహనం చెందిన రామకృష్ణ సినిమా టికెట్ రూ. 200 పెట్టి కొంటే ముగ్గురికి కలిపి రూ. 600 అయితే... కేవలం కూల్‌డ్రింక్స్, స్నాక్స్‌కే రూ. 1100 చెల్లించాల్సి వచ్చిందని వాపోయారు.అలాగే పంజాగుట్టలో పేరుమోసిన మల్టీప్లెక్స్ థియేటర్. రూ.30 విఖ్రించాల్సిన 90 గ్రాముల పాప్‌కార్న్ ప్యాకెట్‌ను 310 రూ.లకు విక్రయిస్తున్నారు. రూ.20కి విక్రయించాల్సిన రెండు సమోసాలను ఏకంగా రూ.100 విక్రయిస్తున్నారు. బేకర్లో రూ.10 లభించే ఎగ్‌పఫ్‌ను ఏకంగా 100కు విక్రయిస్తున్నారు. ఇదే కాదు నగరవ్యాప్తంగా మల్టీప్లెక్సుల్లో మునిపడి మాదిరిగానే తినుబండారాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడంతో ప్రేక్షకుల్లో నిరాశ తప్పడం లేదు. నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం థియేటర్లు,మల్టీప్లెక్స్‌ల్లో కూల్‌డ్రింక్, పాప్‌కార్న్ సమోసా, ఐస్‌క్రీం,నీళ్లబాటిల్ వంటి ఎమ్మెర్పీ ధరలకే విక్రయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొన్నిరోజులపాటు థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో కొన్నిరోజులపాటు మార్పు వచ్చింది. కానీ ఇప్పుడు ఆ నిబంధనలను మల్టీప్లెక్స్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. సెలవురోజుల్లో, తీరిక సమయాల్లో, స్నేహితులతో గానీ,కుటుంబ సభ్యులతో గానీ వినోదం కోసం కాసేపు సినిమా చూద్దామని థియేటర్‌కు వెళ్ళేవారికి లోపల తినుబండారాల ధరలు చూస్తే ప్రేక్షకుడి అహ్లాదం, ఆనందాన్ని ఆవిరిచేస్తున్నాయి. పట్టించనే వారు లేకపోడంతో థియేటర్,మల్టీప్లెక్స్‌ల యజమానులు ఇష్టారాజ్యంగా తినుబండారాలను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని తినుబండారాలకు ధరలను కూడా వారే నిర్ణయించుకుంటున్నారు. నగరంలో సుమారు 120కిపైగా థియేటర్లు మల్టీప్లెక్స్‌లు ఉన్నాయి. సినిమా చూస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉన్న ప్రేక్షకులకు విరామ సమయంలో తినిబండారాల ధరలు చూస్తే ముచ్చెమటలు పడుతున్నాయి. విరామ సయంలో కుటుంబసభ్యులకు ఏదైనా తినిపిద్దామనుకుంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. బయట ఉన్న ధరలతో పోలిస్తే థియేటర్ల లోపల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. టికెట్టు ధర కంటే తినుబండారాల ధరలు అధికంగా ఉండటం ప్రేక్షకుడు జీర్ణించుకోలేకపోతున్నారు.

అంతా మాఇష్టం..

ఏదైనా వస్తువు కానీ తినుబండారాలు కానీ తయారు చేసి వాటిని విక్రయించేందుకు ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. ఆవస్తువు నాణ్యత,ముడి పదార్థాల విలువకు కొంతమేర లాభాన్ని జోడించి ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. అయితే సినిమా థియేటర్లలో నిర్ణయించే తీరు మాత్రం ఎవరికీ అంతుబట్టడం లేదు. ఉదాహరణకు ఆలుగడ్డ మైదాపిండి తదితర వస్తువులతో తయారు చేసిన సమేసాను సుమారు రూ.10నుండి 15 ఖర్చుతో తయారు చేస్తుంటారు.ఈసమోసాలను ఏకంగా ఒక్కోదానికి రూ.50కి అమ్మడం ఎంతవరకు సంమంజసం అని సాధారణ ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

సంజీవరెడ్డినగర్, మార్చి 16 ప్రభాతవార్త: ఎస్ఆర్‌నగర్ శ్రీనాథరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెట్రో ఫిల్లర్ నెం ఏ 975 సుందర్‌నగర్ ఫుట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి చనిపోయాడని సమాచారం రావడంతో పోలీస్ పెట్రోలింగ్ సిబ్బందిని పంపగా అక్కడ సుమారు 60 సంవత్సరాల వృద్దుడు మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి తెలుపురంరు షర్ట్, గ్రే కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని,చుట్టుప్రక్కల వారిని విచారించగా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన వృద్ధుని వివరాలు ఎవరికైన తెలిస్తే ఎస్. ఆర్.నగర్ పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలోని ఫుట్‌పాత్‌పై అసస్మారక స్థితిలో పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తిని సిబ్బంది ఆస్పత్రిలో చేర్చగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. దాదాపు 45 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి ఈనెల 13న సాయంత్రం ఫుట్‌పాత్‌పై ఉండడాన్ని గుర్తించారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చగా మృతి చెందాడు. మృతుడి వంటిపై తెలుపు షర్ట్, లేత ఆకుపచ్చ రంగు ప్యాంటు ధరించాడు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో గుండేపోటుగా పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి సంబంధించిన వ్యక్తులు చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

తుకారాంగేట్‌లో మహిళ అదృశ్యం

అడ్డగుట్ట, మార్చి 16 ప్రభాతవార్త: ఒక మహిళ అదృశ్యమైన సంఘటన తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్ మీనా ఆసుపత్రి ఎదురుగా నివాసం ఉంటున్న మణి బాయి కూతురు స్వర్ణలత(36) మల్కాజిగిరిలోని ఓ టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తుంది. ఈనెల 15వ తేదీన ఉదయం పనికి వెళ్తున్నాని చెప్పి వెళ్లింది. స్వర్ణలత అటు పనికీ రాలేదని హోటల్ యజమాని స్వర్ణలత కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎక్కడ వెతికినా ఆమె జాడ తెలియకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఎస్.అనిత దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంక్‌బండ్ పై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

ముషీరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త: మెంటల్ డిప్రెషన్‌తో ఒక వ్యక్తి ట్యాంక్‌బండ్‌పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి కథనం ప్రకారం... శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో లోయర్ ట్యాంక్‌బండ్ పై ఒక వ్యక్తి రక్తపు మడుగులో పడిఉన్నట్లు దోమలగూడ పోలీసులకు సమాచారం అందటంతో పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలికి వెళ్లారు. ట్యాంక్‌బండ్ పైనుండి ట్యాంక్‌బండ్ కిందకు దూకటంతో తల పగిలి ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. అతని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మృతి చెందిన వ్యక్తి కూకట్‌పల్లి చెందిన ఘాకవాడ్ రాకేష్ (43) గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రాకేష్ కుమార్తె ఆరతి (19) తండ్రిని గుర్తు పట్టటంతో, పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందచేశారు. తన తండ్రికి మూడు నెలల క్రితం మెడ వెనుక భాగంలో ఆపరేషన్ కావటంతో మానసిక వత్తిడికి గురయ్యారని, బహుశా ఆ డిప్రెషన్‌లో ట్యాంక్‌బండ్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని ఆరతి అనుమానం వ్యక్తం చేశారు. ఆరతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

చార్మినార్, మార్చి 16 ప్రభాతవార్త : ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకని సెట్విన్ మాజీచైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రీ అన్నారు. బహదూర్‌పుర నియోజకవర్గం కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సమరస్యానికి ప్రతీక అన్నారు. బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రజలు సోదర భావంతో కలిసి మెలిసి పండుగలను జరుపుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ముస్లింలు,బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో రాణించాలి : డిజిపి

ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త : స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింత పెరుగుతుందని రాష్ట్ర డిజిపి డా.జితేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సెక్యూరిటి కౌన్సిల్ భాగస్వామ్యంతో మహిళల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సిపి సుధీర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిజిపి డా.జితేందర్ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరివిధి అన్నారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిగా, విభన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అన్నారు. రాచకొండ సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ స్త్రీలను గౌరవించే చోట దేవతలు కొలువైఉంటారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు నిర్ణయించామని,సమాయభావం వల్ల ఆదివారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 3వేల మంది మహిళలు ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు. అర్హత కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పి.వి. పద్మజ, డిసిపి యాదాద్రి అక్షాంశ్ యాదవ్, డిసిపి ప్రవీణ్‌కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్‌బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సెప్టీ ఉషా విశ్వ నాద్, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, స్పెషల్ బ్రాంచ్ డిసిపి నరసింహారెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, శ్యాంసుందర్, మల్కాజిగిరి ఎసిపి ఎ.చక్రపాణి, సైబర్ క్రైమ్స్ డిసిపి నాగలక్ష్మి, పోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు వాసుదేవరావు, డా.రాధికా నాద్, శ్రీనివాస్, వంశీ, సావిత్రి పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు నియామక పత్రాలు అందజేస్తున్న రాష్ట్ర డిజిపి డా.జితేందర్, సిపి సుధీర్‌బాబు తదితరులు

యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకుల అరెస్టు

కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సేవిస్తున్న ఐధ/గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్ మిథిలా నగర్ లోని ఎపిజె అబ్దుల్ కలాం జిహెచ్‌ఎంసి పార్క్ నందు శనివారం కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని బాచుపల్లి పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు బాచుపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ ఉన్నతాధికారుల అనుమతితో పార్క్ వద్దకు తన సిబ్బంది రమేష్, అశోక్ లతో కలిసి వెళ్లి అనుమానాస్పదంగా పార్క్‌లో తారసపడిన 5గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. కంభం వేణుగోపాల్ రెడ్డి, అరవపల్లి దుర్గాప్రసాద్, జరపాల ప్రశాంత్ నాయక్, కసిన తనుజ్ నాగ కుమార్, కొంగర సాయిబాలాజీ అనే ఐదుగురు యువకులకు పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లుగా తేలింది. వారికి కంభం వేణుగోపాల్‌రెడ్డి విక్రయించినట్లుగా గుర్తించి వారి వద్ద మిగిలిన 60 గ్రాముల గంజాయితో పాటు స్కూటీ, ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గౌలిదొడ్డికి చెందిన గుర్తుతెలియని వ్యక్తి నుంచి గంజాయి విక్రయించినట్లుగా కంభం వేణుగోపాల్ అంగీకరించాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

యువతిని మోసగించిన యువకుడి ఆరెస్టు

సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని ఓ యువతిని నమ్మించి మోసంచేశాడని ఓ యువకునిపై వచ్చిన ఫిర్యాదుకు స్పందించిన పోలీసులు సదరు యువకుడిని అరెస్టు చేసి కేసును నమోదు చేశారు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు కథనం ప్రకారం జిల్లెలగూడకు చెందిన ఓ యువతి శనివారం రాత్రి మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పూర్ణేశ్వర్‌రెడ్డి అలియాస్ లడ్డూ అనే యువకుడు తనను ప్రేమిస్తున్నానని వెంటపడి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఫిర్యాదు చేసింది. శారీరకంగా తనను వాడుకొని తీరా పెళ్లి విషయానికి వస్తే ఒప్పుకోవడం లేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో పూర్ణేశ్వర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఎస్సీ, ఎస్టీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. కాగా యువతికి సంఘీభావంగా ప్రజా సంఘాల మహిళలు బాధిత కుటుంబసభ్యులతోకలిసి నిందితుడి ఇంటిముందు ఆదివారం ధర్నా జరిపాయి.

స్విమ్మింగ్ పూల్‌లో డైవ్ కొట్టిన వ్యక్తి దుర్మరణం

సరూర్‌నగర్, మార్చి 16ప్రభాతవార్త: స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొడుతూ తలకు గాయమైన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం హస్తినాపురం టిఫిన్ మాస్టర్‌గా పని చేసే జడ్పీ రోడ్‌లో నివాసం ఉంటున్న మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రాచలపల్లె గ్రామానికి చెందిన ఎండి హసన్(60) ఆదివారం మధ్యాహ్నం అల్మాస్‌గూడ ఆర్కా స్కూల్ సమీపంలోనున్న జెఎస్ఆర్ స్విమ్మింగ్ పూల్‌కు ఈత కోసం వెళ్లాడు. అయితే పూల్‌లో డైవ్ కొట్టగా అతని తలకు తీవ్ర గాయమైంది. దీంతో బాధితుడిని హస్తినాపురంలోని నవీన ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ హసన్ మృతి చెందాడు. ఫిర్యాదు అందడంతో మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో కారు డ్రైవర్ ఆత్మహత్య

సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఓ కారు డ్రైవర్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కారు డ్రైవర్‌గా పని చేసే హస్తినాపురం కస్తూరి కాలనీ నివాసి లోగిట్ల మధుసూదన్ (35) గత కొన్నాళ్లుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి పెంచుకున్న అతను ఆదివారం ఉదయం ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవర్మరణానికి పాల్పడ్డాడు. ఈ మేరకు మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఒయు విసి అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలి

విద్యార్థి సంఘాల జెఎసి నాయకుల ఆందోళన

తార్నాక, మార్చి 16 ప్రభాతవార్త : ఒయు వైస్‌చాన్స్‌లర్ నియంతృత్వ, అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వాపస్ తీసుకోవాలని ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు వామపక్ష, దళిత, గిరిజన, బహుజన, ప్రజాస్వామ్య, అధికార, ప్రతిపక్ష పార్టీల విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నేతలు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ఎటువంటి ఉద్యమాలు, నినాదాలు ఇవ్వకూడదని సర్క్యులర్ విడుదల చేసిన రిజిస్ట్రార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదన్నారు. విశ్వ విద్యాలయాలలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు. విద్యార్థులు సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారు అనే కనీస అవగాహన లేకుండా నిర్ణయాలు చేయడం విసి అజ్ఞానాన్ని తెలుపుతుందన్నారు. విసి అంటే విద్యార్థులకు, ప్రొఫెసర్లకు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కి అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి తానొక కార్పొరేట్ కంపెనీ సిఈఓగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీఎం, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానం ఐతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నేతలు ఎస్.నాగేశ్వర రావు,సుమంత్, ఆర్.ఎల్ మూర్తి, ఉదయ్, గ్యార నరేష్, నెల్లి సత్య,నలిగంటి శరత్, దర్శన్, పల్లెర్ల సుధాకర్, కొమ్ము శేఖర్, ఎల్. నాగరాజు, జిడి.అనిల్ దశరథ్ ,రాజేష్, జంగయ్య,కోట శ్రీనివాస్, వలిగొండ నరసింహ, మండ్ల రవి,ది తాళ్ళ అజయ్,వేదాంత మోర్య, చాగంటి రాజేష్ (స్పోర్ట్స్ ఫెడరేషన్) , విజయ్ నాయక్, కరణ్ దివాకర్, శ్రీకాంత్, ప్రశాంత్,రాకేష్, మురళీ, అజయ్, సామ్రాట్, మందా రాజు, జార్జి రెడ్డి,ఓయూ నాయకులు స్వాతి, రుక్మత్ పాషా, అంజి, ఓయూ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఓ.యూ వైస్ చాన్స్‌లర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు

ప్రభుత్వ భూముల్లో గురుకులాలు, హాస్టల్ భవనాలు నిర్మించాలి

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, మార్చి 16, ప్రభాతవార్త: ప్రభుత్వ భూములలో గురుకుల భవనాలు, ప్రభుత్వ హాస్టల్ భవనాలు నిర్మించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గచ్చిబౌలి తదితర ప్రాంతాలలో ప్రభుత్వ భూములను వేలం వేయాలనే ప్రభుత్వ ఆలోచనను నిరసిస్తూ ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ యువజన సంఘం అధ్యక్షులు జి.అంజి, నీల వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలకు, పేదల ఇళ్లకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలాలను అమ్మితే భావితరాలకు ఏమి మిగుల్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు వేలం వేయటం మానుకోవాలని, లేని పక్షం ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 295 హాస్టళ్లలో ఒక్క హాస్టల్‌కూ

జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నిజాంపేట్, మార్చి 16, ప్రభాతవార్త : ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని అవమానించిన జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు. మళ్లీ ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించే దిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మెట నారాయణ, కొలను జీవన్‌రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, వీరబాబు, నారాయణరెడ్డి, బికెండ్ షా, మల్లి కార్జున్, సురేందర్ యాదవ్, విష్ణు, శరత్, మహేందర్, వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఆంజనేయ వర్మ,హర్యానాయక్, మురళి, వెంకటేష్ పటేల్, కమ్మెట జీతయ్య, మోలీశ్వరరావు, లక్ష్మణ్, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లిలో...

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న

కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ దుల్లపల్లిలో పీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వాక్యాలను ఖండిస్తూ దూలపల్లి అంబరేద్కర్ విగ్రహం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, బైరి శివకుమార్‌గౌడ్, కందాడి సుదర్శన్‌రెడ్డి, అశోక్, పాల్‌రెడ్డి, ప్రసాద్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్‌లో...

జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రంగారెడ్డినగర్ 127 డివిజన్‌లో పీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలమేరకు 127 డివిజన్ ప్రెసిడెంట్ బి.శివకుమార్ ఆధ్వర్యంలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ ఆదివారం గాంధీనగర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలయ్య కాక, మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనారిటీ సీనియర్ నాయకుడు నయీమ్, మొహమ్మద్ యూసఫ్, కార్యం ప్రకాష్, శ్యామ్ బాబు, డివిజన్ మహిళా అధ్యాక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, లీల, లక్ష్మీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీ బాట

బస్తీ బాటలో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ తదితరులు

అడ్డగుట్ట, మార్చి 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలోని వివిధప్రాంతాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికే బస్తీబాట చేపడుతున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఆదివారం అడ్డగుట్ట డివిజన్‌లోని లోహియనగర్,అడ్డగుట్ట సి,డి సెక్షన్లలో విస్తృతంగా పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సమస్యలను సంబంధిత అధికారులకు నివేదిక పంపించి విలైనంత త్వరగా పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆదం సృజన్, ఆదం భరత్ కుమార్, గంట రాజు సాగర్, జలెందర్ రెడ్డి, షకీల్, కొమురమ్మ, చంద్రకళ, నర్సమ్మ, రామలీలా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

కంటోన్మెంట్, మార్చి16 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 11 మందికి మంజూరైన ఎల్.ఓసి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు ఆపద సమయంలో మెరుగైన వైద్యానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎల్.ఓసి, సిఎం.ఆర్.ఎఫ్ అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి, నాగేశ్ యాదవ్, డి.సత్యనారాయణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

కంటోన్మెంట్, మార్చి 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ అన్నారు. ఆదివారం 2వ వార్డులోని రసూల్ పురా, హన్‌మాన్ టెంపుల్, బీరప్ప దేవాలయం పరిసర ప్రాంతాల్లో రూ. 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్‌కు ప్రాతినిధ్యం వహి స్తున్న ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా అభి వృద్ధి పనులు చేపట్టేందుకు చొరవ తీసుకోవాలనా న్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి, బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశా తిలక్, 2వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత స్యామ్ సన్ రాజు, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

ఎంపీ,ఎమ్మెల్యేల ముందు కార్యకర్తల హంగామా ..

2వ వార్డు రసూల్‌పురాలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదమల్లికార్జున్ రావడంతో ఒకపక్కా కాంగ్రెస్, మరోపక్క బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే, ఎంపీలకు స్వాగతం పలుకుతూ పోటా పోటీతో అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ నేతలు జై కాంగ్రెస్ అంటూ ఒక వర్గం, జై బిజెపి అంటు మరొక వర్గం నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య ఏమి జరుగబోతుందోనని పోలీసులు

డంపింగ్ యార్డ్‌లో కూర్చుని ఎమ్మెల్యే మర్రి ధర్నా

డంపింగ్ యార్డ్ తరలించాలంటూ ఎమ్మెల్యే మర్రి ధర్నా

అల్వాల్, మార్చి 16 ప్రభాతవార్త: ప్రజా ఆరోగ్యం పరిగణలోకి తీసుకుని తక్షణం ప్రభుత్వం మచ్చబొల్లారం డంపింగ్ యార్డ్‌ను తరలించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజలుతో కలిసి డంపింగ్ యార్డ్‌లోని చెత్తలో కూర్చుని ఎమ్మెల్యే ధర్నాకు దిగారు. డంపింగ్ యార్డ్‌ను రాంకీ పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ స్మశానవాటిక కోసం దాతలు అందించిన స్థలాన్ని చెత్త పోయడానికి జిహెచ్ఎంసి ఉపయోగిస్తోందన్నారు. గతంలో ఇదే విషయమై రాంకీ ప్రతినిధులను హెచ్చరించడం జరిగిందని ఆయినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వందకాలనీలకు చెందిన ప్రజలు యార్డ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణ పరిధిలోని నలుమూలలు నుంచి సేకరించిన చెత్తను వెంటనే టిప్పర్‌లులో లోడ్ చేసి తరలించాల్సి ఉంటుందన్నారు. చెత్త ట్రాన్స్‌సిస్ట్ పాయింగ్‌ను డంపింగ్ యార్డ్‌గా మార్చారని పేర్కొన్నారు. దుర్వాసనకు తోడు దోమలు, క్రిమి కీటకాలు మద్య ప్రజల ఆవాసం చేస్తున్నారని తెలిపారు. యార్డ్ తొలగించేంత వరకు ప్రజా పోరాటం అగదని ఇందుకు తాను ముందుంటాని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనీల్ కిషోర్, నందికంటి శ్రీధర్, దోలి రమేష్, పరమేష్, శోభన్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టులు

అనునిత్యం ఒత్తిడితో పనిచేయాలి : ఉమాసుధీర్

చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: గృహిణిగా లేదా అడపిల్లగా ఇంటి పను లలో భాగస్వామ్యం వహిస్తూనే భద్రతా యుతమైన జర్నలిస్ట్‌గా అనునిత్యం వొత్తిడితో పనిచేస్తున్నారని ప్రముఖ పాత్రికేయురాలు ఎన్‌డిటివి తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి ఉమాసుధీర్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హైదరాబాద్ యూని యన్ ఆఫ్ జర్నలిస్ట్ నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'జర్నలిజం మహిళలు సవాళ్లు అంశం'పై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమా సుధీర్ మాట్లాడుతూ ప్రతి మహిళా జర్న లిస్టు ఎందరో కథలను చూపటం లేదా రాయటం చేస్తూ వుంటారని కథ అంటే వాస్తవానికి దగ్గరగా చెప్పటం అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ అసెంబ్లీలో జర్నలిజం పై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ జర్నలిస్ట్‌లకు ప్రత్యేక హక్కులు అంటూ ఏవీ లేవన్నారు. హద్దులు మించిన వ్యాఖ్యానాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయని ఇది జర్నలిజం రంగం ను దిగజ రుస్తుంది చెప్పారు. సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ మాట్లాడుతూ జర్నలిజం రంగం ఎంచుకొనే మహిళలు మానసిక సంసిద్ధత స్థైర్యం వుండాలన్నారు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ ఉప అధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో మహిళల లీడర్‌గా ఎదిగటం తక్కువ్నారు సమన్వయ కర్త నాగవాణీ స్వాగతం పలుకుతూ ఫెడరేషన్ సాధించిన విజయాలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వేల మంది సభ్యులు వున్నారని తెలిపారు. అనంతరం పలువురు మహిళా జర్నలిస్ట్‌లకు అవార్డ్స్ బహూకరించారు.

మహిళా జర్నలిస్టు వాణిపుష్పను సన్మానిస్తున్న దృశ్యం

తెలంగాణ డైరీని ఆవిష్కరిస్తున్న ఎ.పద్మాచారి

తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యోగుల సంఘం రూపొందించిన 'తెలంగాణ డైరీ-2025' ఆవిష్కరణ ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా సంఘం గౌరవ ఛైర్మన్ ఎ.పద్మాచారి మాట్లాడుతూ సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు చేసిన పోరాటాలు, ఓడిదుడుకులు, విజయాలను సవివరంగా వివరించారు. సంఘం అమోదించిన 20 తీర్మానాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా అమోదించింది. కరువు భత్యం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, వేతన సంఘం సవరణ నివేదికను 2023 జులై1వ తేదీ నుంచి అమలు చేయాలని, ఉద్యోగులు, పించెన్‌దారులకు రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జివొ నెంబరు 317ను రద్దు చేసి రాష్ట్రపతి ఉత్తర్వులను పునసమీక్షించాలని, నిర్ణయం వెలువడే వరుకు పాత పది జిల్లాలను నోడల్ జిల్లాలుగా కొనసాగించాలని, సాధారణ బదిలీ షెడ్యూల్డ్‌ను విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో సినీయర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సంఘం నేతలు సి.హెచ్.హరీష్‌కుమార్‌రెడ్డి, ఎం.రవీంద్రకుమార్, డా.పి.కృష్ణారావు, డా.వి.సురేందర్, రఘువీర్‌ప్రతాప్, సుధాన్‌రెడ్డి, పద్మక్క, జనార్ధన్‌రెడ్డి, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

కార్పొరేటర్ పవన్

ఎల్‌బినగర్, మార్చి 16 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్య నగర్, మానస ఎన్‌క్లేవ్, మోహన్ నగర్, జనప్రియ, స్నేహపురి కాలనీలలో రూ.47లక్షల వ్యయంతో నూతనంగా ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ తెలిపారు. సత్యనగర్ జనప్రియ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులందరు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ పార్క్, ప్రజయ్‌నివాస్ ఫేజ్ 1లో కూడా నూతనంగా జిమ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు స్వామి, సెక్రటరీ కిషోర్, శ్రీనివాస్, భానుప్రసాద్, రామోహన్ రెడ్డి, పృథ్వి, నాయకులు మంచి రాజేష్, వెంకటేరెడ్డి, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను అవమానిస్తే ప్రజలను అవమానించినట్లే: మాజీ మేయర్

నరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: స్పీకర్‌ను అవమానిస్తే యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించినట్లేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జగదీశ్వర్‌రెడ్డితో పాటు కెటిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పారిజాత మాట్లాడుతూ గతంలో మంత్రులుగా పని చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సభా సాంప్రదాయాలు తెలియకపోవడం విచారకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరినీ గౌరవించుకోవాలనీ ప్రజా జీవితంలో ఉన్న వారు జాగ్రత్తగా మాట్లాడాలని ఆమె తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, పార్టీ నాయకులు బాల్‌నింగని జంగయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, గట్టు బాలకృష్ణ, పెద్దబావి బాబు, సుదర్శన్‌రెడ్డి, క్యారగారి శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సామ వరుణ్‌రెడ్డి, సూర్ణగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, గిరి ముదిరాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్వర్‌రెడ్డి, కెటిఆర్‌లను దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పోట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

అఫ్జల్‌గంజ్, మార్చి 16 ప్రభాతవార్త: భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగంచేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశచరిత్రతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలో అమరవీరుడిగా నిలిచిన మహోన్నత నాయకుడని ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బొనాల శ్రీనివాస్‌గుప్త చెప్పారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చిన్నారులు, పార్టీనాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారులకు చాక్లెట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సుమిత్‌వాల్మీకి, భగవంత్, చంద్రప్ప, ఓ.రంగయ్య, సురేష్ గౌడ్, చందన్‌సింగ్ ఖాల్సా, జి.రాము, నందిని, వరలక్ష్మి, నిషా పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే జరగాలి : బైరి వెంకటేశం

అడ్డగుట్ట, మార్చి 16 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీలలోని 57 ఉపకులాలు ప్రయోజనం పొందేందుకు ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎంబిఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం డిమాండ చేశారు. ఆదివారం తుకారాంగేట్ మాంగరోడి బస్తీలో నిర్వహించిన నూతన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యు.నాదన్, ప్రధాన కార్యదర్శిగా అరుణ్‌లాల్, వరి కింగ్ ప్రెసిడెంట్‌గా కె.అజయ్, విజయ్, గణేష్, రతిలాల్, జీత్‌లాల్, సంజూ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో మాజీ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

తార్నాక, మార్చి 16 ప్రభాతవార్త: టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు ఆదివారం మల్లాపూర్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుతోవపట్టిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎలిఫెంట్ సర్కిల్ వద్ద స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టీఆర్ఎస్ శాసన సభ్యులు జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్, మార్చి 16 ప్రభాతవార్త: సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని తక్షణం అరెస్టు చేయాలని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నేతలు అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, వీసన్ మేరీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పోలీసుస్టేషన్‌కు తరలిరావడం జరిగింది. జగదీష్ రెడ్డిని అరెస్టు చేయాలని వారు నిరసనకు దిగారు. దళిత నాయకుడు అయిన సభాపతిపై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్ల సమాజం చీదరించుకుంటోందని వారు పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తానని పేర్కొని మాటమార్చిన వ్యక్తి కెసిఆర్ అని వారు విమర్శించారు. ఉన్నత స్థానంలో దళిత వ్యక్తి ఉండడాన్ని దొరల పార్టీ సహించలేక పోతోందని పేర్కొన్నారు. జగదీష్ రెడ్డిపై ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయాలని అదే విధంగా తక్షణం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

లాల్‌దర్వాజ శ్రీమహంకాళి దేవాలయం అభివృద్ధికి

సిఎం రూ. 20 కోట్ల మంజూరు... భక్తుల హర్షం

చార్మినార్, మార్చి 16 ప్రభాతవార్త : తెలంగాణలో ఎంతగానో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక లాల్‌దర్వాజ సింహవాహినీ శ్రీమహంకాళీ దేవాలయం అభివృద్ధి కోసం ఇరవై కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించటంపై ఆలయం కమిటి ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాతబస్తీ లాల్‌దర్వాజలో ఆదివారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అత్యవసరంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,చాంద్రాయణగుట్ట నియోజకవర్గం శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీకి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటి ప్రతినిధులు మాట్లాడుతూ అసెంబ్లీలో నిన్న చర్చలలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన లాల్‌దర్వాజ శ్రీ మహంకాళీ దేవాలయం అభివృద్ధి కోసం ఇరవై కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారని, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి లాల్‌దర్వాజ అమ్మవారి దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ జీఓ విడుదల చేసినందుకు కమిటి ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటి చైర్మన్ సి.రాజేందర్ యాదవ్, కన్వీనర్ జి.అరవింద కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు బి.మారుతీ యాదవ్,ఎ.చంద్ర కుమార్,సాంస్కృతిక కార్యదర్శి ఎ.వినోద్ కుమార్, ఆలయ కమిటి మాజీ చైర్మన్లు సి.బంగ్లారాజు యాదవ్,కె.వెంకటేష్,కె.విష్ణు గౌడ్, సి.వెంకటేష్, ఎ.మాణిక్ ప్రభుగౌడ్, పోసాని విజయ్ కుమార్, సి.రాజ్‌కుమార్ యాదవ్,జె.లక్ష్మీ నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఆలయం కమిటి ప్రతినిధులు

సీనియర్ సిటిజన్స్ సేవలకు తలసాని అభినందనలు

సంజీవరెడ్డినగర్, మార్చి 16 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమ నిర్వాహకులతోపాటు ఆరోగ్య విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఆదివారం సనత్‌నగర్‌లోని బి.కె.గూడలో శ్రీనివాస సమాజ సేవా చారిట్రబుల్ ట్రస్ట్ ఆస్ట్రర్ ప్రేమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్‌క వైద్య పరీక్షల పరికరాలు, ట్యాబ్‌లెట్లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో పేదలకు అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అంధుల ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాన్ని కొనసాగించాలి : ఫెడ్ చైర్మన్ గంగారం

మలక్‌పేట, మార్చి 16 ప్రభాతవార్త : నగరంలోని అందుల ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని కొనసాగించాలని ఫ్రెండ్లి ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ చైర్మన్ గంగారం పేర్కొన్నారు. ఫెడ్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి అందుల ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాన్ని మూసే ప్రయత్నాన్ని ఆపాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగారం మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా 30 సంవత్సరాలు నుంచి ఎంతోమంది అంధ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామాకాలలో ఈ కేంద్రంలో శిక్షణ పొందిన 150 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. శిక్షణ కేంద్రాన్ని మూసివేస్తే రాష్ట్రంలోని అంధ విద్యార్థులకు ప్రత్యేక విద్యాబోధన అందుకుండ పోతుందని, గతంలో మాదిరిగా ఈ శిక్షణ కేంద్రాన్ని యధావిధిగా నిర్వహించాలని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించి శిక్షణ కేంద్రాన్ని యధావిధిగా కొనసాగించడం కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో గోపాలరావు, గంగాధర్, మహేష్, అనిల్, శేషారావు, చెరుకు నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

సిస్టర్ నివేదిత పాఠశాలలో పుస్తకావిష్కరణ

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తదితరులు

సంజీవరెడ్డినగర్, మార్చి 16 ప్రభాతవార్త: ఆదివారం ఉదయం అమీర్‌పేట్‌లోని దరంకరం రోడ్డులోగల సిస్టర్ నివేదిత పాఠశాలలో వెలిచల కొండల్ రావ్ రచించిన పుస్తకాలను ఆవిష్కరించిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి. కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ రామారెడ్డి, నరిసింగరావ్, వంగపల్లి విశ్వనాథం, నలిమెల్ల భాస్కర్ పాల్గొన్నారు.

19న వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ రజతోత్సవాలు

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నరసింగరావు నేత

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ రజతోత్సవ మహోత్సవం ఈ నెల 19న ఉదయం నుంచి సాయంత్రం వరకు సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ గజం నరసింగరావు నేత తెలిపారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ మహోత్సవంకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఫౌండేషన్ ప్రతినిధులు సందిశెట్టి శ్రీను, గుంటి మోహన్‌రావుతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జి.జిష్ణుదేవవర్మ పాల్గొంటారని, అలాగే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంపి రాపోలు ఆనంద్‌భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి 25 ఆదర్శ దంపతులకు ఘనంగా సత్కరించనున్నారని తెలిపారు. తమ ఫౌండేషన్ స్థాపించి 25 ఏళ్ళు గడిచిన సందర్భంగా ఈ రజతోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు.

కార్పొరేటర్‌ను సన్మానించిన నూతన కమిటీ సభ్యులు

జీడిమెట్ల, మార్చి 16, ప్రభాతవార్త : కృషి కాలనీ సంక్షేమ సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్‌ను కలిసి సన్మానించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా గెలుపొందిన సత్య నారాయణగౌడ్‌తోపాటు కమిటీ సభ్యులను సురేష్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ మిమ్మల్ని నమ్మి ఓట్లువేసిన కాలనీవాసులకు మీరు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికల్లో సత్యనారాయణ గౌడ్ సమీప ప్రత్యార్థి పాషాపై విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కృషి కాలనీ స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బినోద్‌యాదవ్

యూసుఫ్‌గూడ, మార్చి 16, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే కాలనీ ఎన్నికల్లో భాగంగా మోతీనగర్ ప్రాంతంలోని స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. కాలనీలో మొత్తం 568 ఓట్లుఉండగా 400 ఓట్లు పోలయ్యాయి. 168 ఓట్లు పోలవ్వలేదు, ఒక ఓటు చెల్లలేదు. బినోద్‌యాదవ్‌కు 280 ఓట్లు పోలవ్వగా మరో అభ్యర్థి కె.నారాయణరెడ్డికి 119ఓట్లు పోలయ్యాయి. 161 ఓట్ల మెజారిటీతో వినోద్‌యాదవ్ అధ్యక్షుని గెలుపొందారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎస్.సురేందర్‌గౌడ్ నూతన అధ్యక్షునిగా గెలుపొందిన బినోద్ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇప్పటికే మూడుసార్లు గెలిపించారని కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అధికారుల ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళతామని పేర్కొన్నారు.



బినోద్‌యాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

తొలితరం దళిత కవి కుసుమ ధర్మన్న

పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

గోరేటి వెంకన్న, బి.కృష్ణకు జాతీయ జీవన సాఫల్యపురస్కారాలను అందచేస్తున్న కొలకలూరి ఇనాక్

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: కుసుమ ధర్మన్న కళాపీఠం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న జయంతిని పురస్కరించుకుని ఆదివారం రవీంద్ర భారతిలో సుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం, 'కుసుమ ధర్మన్న రచనలు-సాహితీ సమాలోచన', 'కుసుమ ధర్మన్న కవనభేరి' పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ,ఎపి సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్, ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కుసుమ ధర్మన్న తొలితరం దళిత కవి అని, ధర్మన్న తన కలంతో, గళంతో ఏకకాలంలో అంటరానితనంపై పోరాడిన యోధుడని ప్రశంసించారు. ఆయన రచనలు చాలా గోప్పవని, సమాజాన్ని మెల్కోలిపేలాగ ఉన్నాయని కొనియాడారు. ధర్మన్న జయంతి సందర్భంగా రెండు కార్యక్రమాలు ఒకటి పుస్తకాలవిష్కరణ, మరొకటి జాతీయ జీవన సాఫల్య పురస్కారాలు అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆయన రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహిత గోరేటి వెంకన్నకు, సభా సామ్రాట్, ప్రఖ్యాత కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు డా.బిక్కి కృష్ణకు జీవన సాఫల్య పురస్కారాలు అందజశారు. ఈ సభకు డా.కోయి కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించగా, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, తెలుగు విశ్వ విద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్, డా.జెల్లివిద్యాధర్, డా.విజలక్ష్మిపండిట్, సత్యనారాయణ, ర్యాలీ శ్రీనివాస్, కుసుమ బోగ రాజు, పత్రికాసంపాదకులు బైసా దేవదాస్ పాల్గొనగా కళాపీఠం అధ్యక్షురాలు డా. రాధాకుసుమ, కార్యదర్శి పి.బడేసాబ్ పాల్గొన్నారు.

శబరిమల సన్నిదానంలో గోమాతతో బాలకృష్ణ గురుస్వామి

గోమాతతో శబరిమల సన్నిదానంలో బాలకృష్ణ గురుస్వామి

సైదాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోమాతను రక్షించాలని కోరుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బాలకృష్ణ గురుస్వామి చేస్తున్న పాదయాత్ర శబరిమలకు చేరుకుంది. గత ఏడాది డిసెంబరు 22వ తేదీన నగరంలోని బషీర్‌బాగ్ అమ్మవారి దేవాలయం నుంచి ఇరుముడి కట్టుకుని గోమాతతో కలసి ఆయన పాదయాత్ర చేపట్టారు. 169 రోజులుగా చేస్తున్న పాదయాత్ర ఈ నెల 27వ తేదీన కన్యాకుమారికి చేరుకుంటుందని, అక్కడ జరిగే బహిరంగ సభతో పాదయాత్ర ముగుస్తుందని బాలకృష్ణ గురుస్వామి తెలిపారు. పంబా నుంచి శబరిమల సన్నిదానానికి వెళ్లడానికి గోమాతకు అనుమతి లేదంటూ పోలీసులు చాలా సేపు అడ్డుకున్నారని, అయితే భాగ్యనగర అయ్యప్ప సేవా సమితి, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ప్రతినిధులతో పాటు వివిధ హిందూ సంఘాలు, అయ్యప్ప సంస్థలు, కేరళ రాష్ట్రానికి చెందిన గవ్య సిద్దులు చంద్ర శేఖర్ తదితరులు చొరవ తీసుకోవడంతో ఎట్టకేలకు గోమాతను సన్నిదానానికి పంపించడానికి అనుమతి లభించిందని బాలకృష్ణ గురుస్వామి తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి డిమాండ్ చేస్తూ

నేడు నిరాహార దీక్ష

చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:

హైదరాబాద్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, నగరంలో వివిధ హాస్టల్లో వంట మనిషి,కాపలాదారులకు ఏజెన్సీ ద్వారా మ్యాన్ పవర్ సప్లై చేసిందని,ఏజెన్సీ రావలసిన బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీ ప్రోపరేటర్ దోమల మల్లయ్య నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. సోమవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ముందు నిరాహార దీక్ష దిగుతున్నట్లు పేర్కొన్నారు. 2019 జులై నుంచి 2021 సెప్టెంబర్ వరకు మనమాల్ ఏజెన్సీకి కావాల్సిన 27 నెలల జీతాల బకాయిలు దాదాపు రూ.1 కోటి 9 లక్షల 68 వేల 753 రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తమకు రావలసిన బిల్లులను చెల్లించకుండా సంబంధి సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ ఉద్దేశపూర్వకంగా బిల్లులు చెల్లించడం లేదన్నారు.ఇదే విషయం పై గత సంవత్సరం సెప్టెంబర్ లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని,అధికారులు బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారుల స్పందించి తమకు రావాల్సిన బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆదివారం ఒక ప్రకటనలో మల్లయ్య కోరారు.

సర్వే నిర్వహిస్తున్న నాయకులు

ఫతుల్లాగూడలో అర్హులందరికి పట్టాలు ఇవ్వాలి

ఎల్‌బినగర్, మార్చి 16 ప్రభాతవార్త: నాగోలు డివిజన్ ఫతుల్లాగూడలో గత 20 సంవత్సరాలుగా నివాసముంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలుఇవ్వాలని సిపిఎం హయత్‌నగర్ కార్యదర్శి నర్సి రెడ్డి డిమాండ్ చేశారు. సర్కిల్ కమిటీ సభ్యులు చెన్నారం మల్లేశం, గంధం మనోహర్ ఆధ్వర్యంలో ఫతుల్లాగూడలో ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈకాలనీలో నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్, ఎమ్మెల్యే, తహశీల్దార్‌లకు అనేక పర్యాయాలు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ కొద్ది మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇచ్చారని, మిగిలిన 800 మందికి నేటికి పట్టాలు రాలేదన్నారు. అదేవిధంగా వినాయక నగర్ కాలనీలో వీధి దీపాలు, విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జింకల శివ,నరసమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల సమస్యకు పరిష్కారం: కెఎల్ఆర్

సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నుల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ సంఘాల ఫెడరేషన్ నాయకులు ఆదివారం మధ్యాహ్నం తుక్కుగూడ లో కెఎల్ఆర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ ఇంటి పన్నుల సమస్యను సోమవారం జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు నివేదిస్తామని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యనిరా ్వహక అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వంగేరు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కెఎల్ఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న వంటేరు నర్సింహారెడ్డి తదితరులు

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను సన్మానిస్తున్న విశ్వకర్మ మనుమయ సంఘం నేతలు

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కలసిన విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు

సైదాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: ఎమ్మెల్సీగా నియమితులైన దాసోజు శ్రవణ్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ ఉద్యమకారుడు, విశ్వకర్మ దాసోజు శ్రవణ్ కుమార్‌కు బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు, కోశాధికారి గంధల శ్రీనివాస్‌చారి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు ముకురోజు పరిపూర్ణచారి, రాష్ట్ర కార్యదర్శి మురుముళ్ల బ్రహ్మచారి, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షుడు పుల్లోజు అశోక్ చారి, ఉపాధ్యక్షుడు కమ్మరి లక్ష్మీనారాయణ, సహాయ కోశాధికారి వడ్ల బ్రహ్మచారి, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు కాసోజు మహేష్ చారి, యువజన కార్యదర్శి యుగేందర్ చారి, వడ్ల మల్లేష్ చారి, ఎర్రవెల్లి సదానందచారి, కామారెడ్డి లింగాచారి, వాసు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత అవార్డుకు ఉషాకిరణ్ ఎంపిక

సైదాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:

తెలంగాణ మహిళా సాధికారత అవార్డు 2025కు ప్రముఖ సామాజిక వేత్త, ఆదివాసి, ఏకలవ్య నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాయ్ ఉషాకిరణ్ ఎన్నికయినట్లు యామిని స్టుడియో ఫౌండేషన్ చైర్మన్ యామిని కనకతార తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో వేలాది మంది మహిళలకు ఉచితంగా ఉపాధి కల్పనకు కోచింగ్‌ను అందించి ఆదివాసి సామాజిక సంస్కృతిని కాపాడడానికి కృషి చేసినందుకుగాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.తమ సంస్థ తరపున ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే సందర్భంగా మహిళా సాధికారత కోసం కృషి చేసిన వారిని అవార్డుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ నెల 17వ తేదీన రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

IN THE COURT OF HON'BLE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE, R.R DISTRICT AT: L.B NAGAR
I.A.No. 38 of 2024 in O.S.No. 523 OF 2017

BETWEEN
Devireddy Vasavi Reddy D/o. D. Narender Reddy, Aged about: 36 years, Occ: Physician, Presently R/o. 61-32, 184th Street, Fresh Meadows, New York, 11365 and permanent R/o. H.No: 5-20/1, Plot No.204, Road No.1, Swathi Residency, Budda Nagar Colony, Uppal Depot, Hyderabad.
...Petitioner/Plaintiff
And
1. Devi Reddy Narender Reddy S/o. Late D.Veera Reddy **(adopted father),** Aged about: 63 years, Occ: Business, R/o. H.No: 5-20/1, Plot No. 204, Road No.1, Swathi Residency, Budda Nagar Colony, Uppal Depot, Hyderabad.
....Respondent/Defendants No.1
2. M/s. Mayuri Prime Homes Pvt.Ltd Represented by its M.D. B.Dayakar Reddy, Aged about: 53 years, Occ: Own Business, R/o. 2LH, Lanco Hills, Manikonda, Hyderabad- 500 089.
...Respondent/Defendants No. 2
To,
1. Devi Reddy Narender Reddy S/o. Late D.Veera Reddy **(adopted father),** Aged about: 63 years, Occ: Business, R/o. H.No: 5-20/1, Plot No. 204, Road No.1, Swathi Residency, Budda Nagar Colony, Uppal Depot, Hyderabad.
...Respondent/Defendants No.1
2. M/s. Mayuri Prime Homes Pvt.Ltd Represented by its M.D. B.Dayakar Reddy, Aged about: 53 years, Occ: Own Business, R/o. 2LH, Lanco Hills, Manikonda, Hyderabad- 500 089.
...Respondent/Defendants No. 2

Please take notice that the above said suit filed by the Plaintiff for Partition and separate Possession of Suit Schedule Property and in the above suit Plaintiff filed IA No. 38 of 2024 under section 5 of Limitation Act and the same is coming for your appearance on 24-03-2025 before the above said court at 10.30 A.M. That if you both failed to appear on **24-03-2025 at 10.30 A.M,** before the above said court, then the matter will be decided in your absence, as per law.

B. RANGANATH REDDY
M. ATISH
ADVOCATES

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO. 121 OF 2025

Between:
Ch. Surender Reddy ...Plaintiff
AND
The Tahslidar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District At Abdullapurmet & another ...Defendants

NOTICE

That the above named Plaintiff filed the above suit for declare him as legal heir of deceased Challoori Praveena, who died intestate on 08.06.2022 due to ill-health against you and another before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the above suit posted on **20.03.2025** for objections. If any person/s he/she/they are having any objections he/she/they may appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 20.03.2025 either in person through an Advocate, failing which the matter Wilt be decided as Exparte In your absence.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of open plot bearing No.15 in Sy.No. 570 admeasuring 200 Sq.Yards or 167.23 Sq.mts situated at Pedda Amberpet Village, Abdullapurmet (Previously Hayathnagar) Mandal, Ranga Reddy District, and bounded by: NORTH : 30' Wide Road, SOUTH: Plot No.28, EAST: Plot No.16, WEST: Plot No.14.

(BY ORDER OF THE COURT)

Sd/- (T. ESHWAR), Advocate
Hayathnagar, Ranga Reddy District
Phone No.8397297266
Counsel for the Plaintiffs

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL II AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O.A.NO. 901 OF 2023

BETWEEN:
Indian Bank, Maruthinagar, Hyderabad. ...Applicant
Vs.
1. M/s. John UPVC Windows & Doors Rep. its Prop: Mrs. Marepally Sampurna, S-4, Technocrafts Industrial Estate, Balanagar, Hyderabad 500 037
2. Mrs. Marepally Sampurna W/o Mr. Marepally Sudhakar, Prop: M/s. John UPVC Windows & Doors, H.No. 5-5-35/262, Mythrinagar, Besides Metro Kukatpally, Hyderabad 500 072.
3. Mr. Marepally Sudhakar S/o Mr. Marepally Rainulu, H.No.5-5-35/262, Mythrinagar, Besides Metro Kukatpally, Hyderabad 500 072. **...DEFENDANTS**

Please take the summons in the above O.A.No. 901 of 2023 filed by the applicant for recovery of money of **Rs.45,91,336.47 p.s.,** (Rupees Forty Five Lacs Ninty One Thousand Three Hundred Thirty Six and Forty Seven Pate Only) against you. The Honourable Tribunal ordered summons to you by way of paper publication in VARTHA daily news paper and posted the matter to 30.04.2025

In accordance with sub section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted: (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and, properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are directed to appear before this Tribunal at Debts Recovery Tribunal II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500 001 in person or through an Advocate and file written statement on 30.04.2025 at 10.30 AM and show cause as to why reliefs prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **12th day of March, 2025**

(By order of the DRT II Hyderabad)
Sd/- Signature of the Office Authorised to Issue Summons

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శ్రీరమణ సిద్ధి ఆధ్వర్యంలో సంగీతం, కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నెలనెల కళారాధన కార్యక్రమంలో భాగంగా కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. వాణిశ్రీ విష్ణుబట్ల శిష్య సంగీత కచేరీలో నోటు స్వరం, పలుకే బంగారమయేనా, రామరామ తదితర అంశాలను కళాకారులు నికిత, తనూజ, శ్రీఅనంది, విహాన్, వైభవ్,శ్వేత, మంజరి తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. వెంపటి లక్ష్మణ్‌కుమార్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలో గమ్,గమ్ గణపతి, శివ శబ్దం, కామాక్షికౌతం,రాజీవ్‌నేత్ర, అలువేలు మంగ తదితర అంశాలను కళాకారులు యోషిత, హిమవర్ష, ఐశ్వర్య, హర్షిత,తదితరులు ప్రదర్శించి మొప్పించారు. ఓరుగంటి సుజాత ముఖ్య అతిథిగా విచ్చేసి కళాకారులను సత్కరించారు.

వార్త CLASSIFIEDS

పేరు మార్పు

★ నేను సంజా సురానా W/o నవీన్ కుమార్ సురానా R/o. ఫ్లాట్ నం.303, ఫ్లాట్ నం.72, వైష్ణవి సోర్స్, రాయల్ ఎన్‌క్లేవ్, హస్మత్‌పేట్, సికింద్రాబాద్-500009, తెలంగాణ, నా పేరును సంజన సురానా నుండి **సంజా సురానాగా** అన్ని భవిష్యత్ రికార్డుల ప్రయోజన నిమిత్తం మార్చుకొన్నాను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
H.O. : 7-1-59/7, ఇండియన్ బ్యాంక్ ఎదుట, ప్లాస్టిక్ వరల్డ్ ప్రక్కన, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, టెలి: 040 23740534, ఇ-మెయిల్: ho@mahavaeerbank.com

అనుబంధం IV - A
స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

ఇది ఇలా ఉండగా,
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు వేలం విక్రయ ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతకు ప్రత్యేకంగా (Mr. D.S.P. రెడ్డి) మరియు హామీదారు- Mr. D.S.P. రెడ్డి, Mr. D.S.P. శ్రీదేవి మరియు M/s శంకర్ ఎస్టేట్స్‌కు ప్రకటించునది ఏమనగా మహావీర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌డు క్రింద-వివరింపబడిన స్థిరాస్తి, మహావీర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే, ఏదైతే సింబాలిక్‌గా స్వాధీనం చేసుకోబడిందో అది, రూ.51,94,141/- (రూపాయలు యాభై ఒక్క లక్షల తొంభై నాలుగు వేల ఒక వందల మరియు నలభై ఒక్కటి మాత్రమే) (01.03.2025 నుండి భవిష్యత్ వడ్డీతో) రుణగ్రహీత & తనఖాదారు- Mr. D.S.P. రెడ్డి నుండి రికవరీ నిమిత్తం 21.04.2025న "ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా", "ఏది ఎలా ఉన్నవీ అలా", "అక్కడ ఉన్నది అలా" ప్రాతిపదికన అమ్మివేయబడుననీ ప్రకటించడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల యొక్క రిజర్వ్ ధర యొక్క వివరాలు మరియు బయానా క్రింద పేర్కొనబడినవి.

చర మరియు స్థిరాస్తుల యొక్క వివరణ	రిజర్వ్ ధర/బయానా/బిడ్ ఇంక్రిమెంట్
శ్రీ D.S.P. రెడ్డికు చెందిన రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, శంషాబాద్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ సిద్ధాంతి ఫేజ్-III, మార్కెట్ యార్డ్, (కొత్త & ప

జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు రఫీక్

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త: తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జి.జగదీశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం రామంతాపూర్‌లో జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి మహ్మద్ తౌఫిక్,ఏ బ్లాక్ కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, బెస్త భాస్కర్, బొక్క సురేష్, సందీప్, భాస్కర్, ముత్యాల జంగయ్య, అరుణ్, సాయి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గాయత్రి, మంగ, శోభ, మిట్టుగౌడ్, శామ్యుల్,సతీష్‌గౌడ్, సీమకళ్ల జంగయ్య, అజ్మత్‌పాషా, శ్రీధర్, జిల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సచిన్, మహ్మద్ షకీల్, స్వామి, అశోక్, నయిమ్, శంకర్, చిన్న, పూజ బాలరాజు, షపీ, సాదిక్, ఐకాన్ మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్ మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో...

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు మైలార్‌దేవ్‌పల్లి ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. వెంటనే ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్.ధనంజయ్, టి.ప్రేమ్‌గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సదాలక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ కాలేజ్, భాస్కర్ గౌడ్, బొల్లా వెంకటేష్, గుట్టయ్య శ్రీను, సుధాకర్, ఓంప్రకాష్, ఓబుల్‌రెడ్డి, మధుకర్, గోపీ, నాగరాజ్ భరత్ బండారి యాదగిరి వెంకటేష్ కుమార్, లక్ష్మారెడ్డి, అనిల్, రవి, నిరంజన్, శ్రీనుతో పాటు పలువురుపాల్గొన్నారు.

జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేయాలి

కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్న అనిల్‌కుమార్

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఏక వాఖ్యంతో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం ఆనేక మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబోమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, డిసిసి అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్ మాట్లాడుతూ జగదీశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసి సభామర్యాదను మంటగలిపారని, స్పీకర్ దళితుడైనందు వల్లే ఆయన అగ్రకుల అహంకారంతో రెచ్చిపోయారని ఆరోపించారు. స్పీకర్‌ను అవమానించిన ఎమ్మెల్యేకు మిగతా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మద్దతు పలకడం సిగ్గుచేటని విమర్శించారు. తరుచు దళిత నేతలను,ప్రజలను విమర్శించడం బిఆర్ఎస్ పార్టీకి సాధారణంగా మారిపోయిందని, తెలంగాణ రాష్ట్రానికి దళితుడ్ని సిఎం చేస్తానని, తాను తెలంగాణకు కాపాల కుక్కలాగ ఉంటానిని మాయ మాటలతో ప్రజలను కెసిఆర్ మోసం చేశారని, దళితులంటే అసలు కెసిఆర్‌కే గిట్టదని ఆయన ధ్వజమెత్తారు. తక్షణమే జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన స్పీకర్‌ను కోరారు. జగదీశ్వర్‌రెడ్డి ఇప్పటి కైనా దళితజాతికి క్షమాపణ చెప్పాలని అనిల్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు.

ఇంటి పన్నుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం: మీర్‌పేట్ కార్పొరేషన్ అఖిల పక్షం నిర్ణయం

అఖిలపక్ష సమావేశానికి హాజరైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి, సిపిఐ, సిపిఎం నాయకులు

సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులను తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని అఖిల పక్ష నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఇంటి పన్నుల తగ్గింపు కోసం గత రెండు నెలలుగా కార్పొరేషన్‌లో పోరాటంచేస్తున్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రీనగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో జరిగిన అఖిల పక్ష సమావేశానికి బిజెపి మినహా కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బిఎస్‌పిలకు చెందిన అధ్యక్షులు, ఇంఛార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెరిగిన ఇంటి పన్నులు, ప్రజల ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై వారు చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేద్దామని ఏకగ్రీవంగా తీర్మాణించారు. పన్నులు తగ్గే వరకు సంఘటితంగా పని చేద్దామని వారన్నారు. ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ అఖిల పక్ష సమావేశంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, దిండు భూపేష్‌గౌడ్, సిపిఐ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, దశరథ్, సిపిఎం కార్యదర్శి యాదయ్య, ప్రకాశ్‌రెడ్డి, బిఆర్ఎస్ ఇంఛార్జి ఇందుమతి, ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, వెంకటయ్య, ప్రేమ్‌చందర్‌రెడ్డి, శాంతమూర్తి, దేశాయ్‌రెడ్డి, కేశరావు, శ్రవణ్, కిరణ్, సుధాకేశవ్ తదితరులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ మేనేజ్‌మెంట్‌పై పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త: ప్రొఫెసర్ సుదర్శన్‌రావు రచించిన "నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ ఇన్ అకడమిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా" పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమానికి విసి ప్రొఫెసర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.పుస్తకం ప్రస్తుతకాలంలో విద్య,ఆరోగ్యం,కార్పొరేట్ వ్యాపార రంగాలకు ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ ఈపుస్తకం పరిశోధనాత్మక ఔట్‌పుట్ అని ఇది వ్యాపార,సేవా రంగాల్లో నాలెడ్జ్‌మేనేజ్‌మెంట్ అమలుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. జి.నరేష్‌రెడ్డి, డా.జె వివేకవర్ధన్, డాక్టర్ ఎస్‌యాదగిరి, డాక్టర్ చేగోని రవికుమార్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరిన చేస్తున్న ప్రొ.కుమార్, ప్రొ.సుదర్శన్‌రావు, డా.రియాజ్

చట్టాల్లోని లొసుగులే భూ సమస్యలకు కారణం

రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి

"తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూభారతి చట్టాలు" పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: చట్టంలోని లొసుగులే భూ సమస్యలకు ప్రధాన కారణమని రైత సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటు పార్థసారధి రాసిన "తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు" పుస్తకాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో భూమి అనేది సామాజికాంశంగా స్థిరపడిందనీ, అన్ని సమస్యలు దానితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వరకు ఆయా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా భూ సమస్యలు తీరడం లేదని వ్యాఖ్యానించారు. చట్టాల్లో ఉన్నా లొసుగులు ప్రజలకు మరణ శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాం హయాంలో 1940లో జరిగిన భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు సర్వే జరగలేదని పేర్కొన్నారు. ఫలితంగా భూ హక్కులకు సంబంధించి అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉ న్నాయని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ సర్కార్ పాత చట్టాన్ని మార్చి, 2020లో ఆర్వోఆర్ చట్టాన్ని ధరణి పేరుతో తెచ్చారని చెప్పారు. ఆ పోర్టల్ వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా, మరిన్ని పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన లక్షా30వేల దరఖాస్తుల్లో 70 వేలకు పైగా భూ సమస్యలకు సంబంధించినవేనని గుర్తు చేశారు. తెలంగాణలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రాబోతున్న భూ భారతి చట్టం ఎంత వరకు ప్రజలకు మేలు చేస్తుందో వేచి చూడాల్సి ందేనని చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న భూ సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు అనే పుస్తకాన్ని పార్థసారధి తీసుకురావడం హర్షణీయమని పేర్కొన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు సరైన చట్టాలను రూపొందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. ఆయా ప్రభుత్వాలు తమకు అనుకూలంగా చట్టాలను మర్చారని అభిప్రాయపడ్డారు.

ఆర్టీఐ యాక్టివిస్ట్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి ఏర్పడ్డ తర్వాత భూ సమస్యలతో పాటు రెవెన్యూ శాఖలో అవినీతి మరింత పెరిగిందని అన్నారు. ఐలూ నాయకులు ఎన్. వెంకటేశ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పీఎస్ఎన్ మూర్తి, న్యాయవాది సి.రాంచంద్రారెడ్డి, ఎం. రాధేశ్యాం, రోజా, డి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సత్కారాలు పొందిన కళాకారులతో ఉమామహేశ్వరి

మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో

అక్కడ సిరిసందలు విరాజిల్లుతాయి

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: మహిళ ఎక్కడ గౌరవింపబడుతుంతో అక్కడ సిరిసంపదలు విరాజిల్లుతాయని హరికథా పితామహురాలు, పద్మశ్రీ ఉమామహేశ్వరి చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని, ఆకాంక్ష ఛారిటబుల్ ట్రస్ట్ 7వ వార్షికోత్సవంను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి కార్యాలయంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలకు ఆదివారం ధాత్రి పురస్కారాలను ప్రదానంచేసిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. ఆకాంక్ష ఛారిటబుల్ ట్రస్ట్ గత 7 సంవత్సరాలుగా ఆనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ముఖ్యంగా కళలు, కళాకారులను ప్రోత్సహించడం జరుగుతున్నదని ఆమె తెలిపారు. ప్రతి ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ధాత్రి పురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆమె పలువురు మహిళలతోపాటు మహిళా జర్నలిస్టులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ కళావాహిని సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, జివిఆర్ ఆరాధన సంస్థ చైర్మన్ గుదిబండి వెంకట్‌రెడ్డి, మానస ఆర్ట్స్ థియెటర్స్ కార్యదర్శి రఘుశ్రీ, సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పాల్గొనగా వ్యాఖ్యాతగా బుర్ర మోహన్‌కృష్ణ వ్యవహరించారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

స్లేఘట్‌కేసర్, మార్చి 16, ప్రభాతవార్త: సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన మహనాయులను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఘట్‌కేసర్ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 205వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అన్నోజీగూడ సామ్రాట్ యూత్ అధ్యక్షులు భీమా మోడ్కే, ఉపాధ్యక్షులు శంకర్ కాంబ్లే, కోశాధికారి రాజ్రతన్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మహనీయుల చరిత్రను అందరికి తెలియజేసేలా కృషి చేయాలని సూచించారు. 60 దేశాల రాజ్యాంగాలను చదివి అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. మాన్యవర్ కాన్షీరాం 91వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అ ంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు బర్ల రాధాకృష్ణ, రాజేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, మోత్కుపల్లి శ్రీనివాస్, జగదీష్, శ్రీరామ్, గణేశ్‌గౌడ్, మహిపాల్, నిఖిల్, విష్ణు, ప్రవీణ్, మస్తాన్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఫైల్ నెం.4

గిరిజన బాలికల కళాశాల వసతిగృహ సందర్శన

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 16 : షాద్‌నగర్ నియోజకవర్గంలోని గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, డివిజన్ నాయకులు శ్రీను, అరుణ్, రాజేష్, సునిల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిస్థితులను వారు సమీక్షించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఆరోగ్యం, పోషణపై వివరాలు సేకరించారు. వసతిగృహంలో సదుపాయాలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పురస్కారాన్ని అందుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరాశోభన్

మహిళాభివృద్ధికై రేవంత్ సర్కార్ కట్టుబడి ఉంది

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరాశోభన్

చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: మహిళాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరాశోభన్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విజేతలకు ముఖ్యఅతిథి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సంగమేశ్వర్, రాష్ట్ర మహిళా ధ్యక్షురాలు సూర్యశ్రావణి, ప్రధాన కార్యదర్శి విద్యులత, అశ్విని, వీరమణి, శిరీష, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవకు పాటుపడటం అభినందనీయం

పెద్దేముల్, మార్చి 16, ప్రభాతవార్త: ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి తల్లిదండ్రులను, మాతృభూమిని స్మరించుకొని సమాజసేవకు పాటుపడటం అభినందనీయమనితాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ద్యావరి నరేందర్‌రెడ్డి తన తల్లిదండ్రులు ద్యావరి నారాయణమ్మ, చిన్నరాం రెడ్డి జ్ఞాపకార్థం స్థానిక పాఠశాలలో రూ. 1లక్షా 80 వేలతో నిర్మించిన పాఠశాల వేదికను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవచేయడంలోద్యావరి నరేందర్‌రెడ్డి ముందు వరుసలో ఉంటారని కొనియాడారు. పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని అన్నారు. ద్యావరి నరేందర్ ఒడ్డిని ఎమ్మెల్యే, హెచ్ఎం సునిత, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్ రెడ్డి, జిల్లాకాంగ్రెస్ మహిళాఅధ్యక్షురాలుశోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి కన్నం వేసిన దొంగలు 75 వేల సొత్తుతో పరార్

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 16, ప్రభాత వార్త: ఇంట్లో ఎవరు లేని సమయంలో లోపలికి జొరబడిన దొంగలు బీరువా తలుపు తెరిచి అందులో బంగారు, వెండి ఆభరణాలతో పాటు కొంత నగదు ఎత్తుకెళ్లిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. చోరికి పాల్పడిన సంఘటనలో మొత్తం 75 వేల రూపాయల విలువ గల ఆభరణాలు చోరికి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్త గ్రామం పోగుల చంద్రారెడ్డి ఎన్‌క్లేవ్‌లో ధారవత్ మౌనిక భర్త సురేశ్‌తో పాటు తన ముగ్గురు పిల్లలతో కలిసి నివాసం ఉంటుంది. భర్త డ్యూటీ నిమిత్తం బయటకు వెళ్లగా ఇంటికి తాళం వేసి తాళం చెవి ఇంటి బయట కిటికీ ప్రక్కన దాచి ఉంచినట్లు తెలిపింది. తదుపరి తన పిల్లలు ఇద్దరిని చిల్డ్రన్స్ హౌస్‌లో దింపి తన చిన్న కొడుకుకు వైద్యనిమిత్తం కొర్రెములలోని క్లినిక్‌కు తీసుకెళ్లింది. తిరిగి కొన్న గంటల తర్వాత ఇంటికి వచ్చేసరికి ఇంటిమెయిన్ డోరు తలుపు తీసి ఉంది. బెడ్రూంలో గల బీరువాను గుర్తు తెలియని వ్యక్తులు తెరిచి అందులో గల గ్రామున్నర బంగారు గోల్డ్ చైన్, మరో గ్రామున్నర 4 బంగారు ఉంగరాలు, 13 తులాల వెండి ఆభరణాలతో పాటు బీరువాలో దాచి ఉంచిన కొంత నగదు కలిపి మొత్తం 75 వేల రూపాయల విలువ వస్తువులు చోరికి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

క్షత్రియ సమాజ్ అభివృద్ధి కోసం కృషి చేయాలి : డా.విశ్వనాద్ రవీందర్

ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త : శ్రీసోమవంశ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి, షట్కర్) ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కమిటి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఉప్పల్ భగాయత్‌లోని క్షత్రియ సమాజ్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి క్షత్రీయ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఆర్టీసీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా.విశ్వనాద్ రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షుడు విశ్వనాద్ బాలకిషన్, డా.విశ్వనాద్ రవీందర్, విశ్వనాద్ బాలకిషన్ సహస్రార్జున మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశ్వనాద్ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహించేలా ప్రాంతీయ సమాజ్ ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డా.విశ్వనాద్ రవీందర్‌తోపాటు, కార్యవర్గ సభ్యులు, మేనేజింగ్ కమిటి సభ్యులు, మహిళామండలి, యూత్ కమిటి సభ్యులు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా విశ్వనాద్ బాలకిషన్ మాట్లాడుతూ సమాజ్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి సభ్యులు పాల్గొనాలని సూచించారు. మిషన్ ఉధాన్ కార్యక్రమం ప్రత్యేక విజన్ కలిగి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్షత్రియ సమాజ్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మిషన్ ఉదాన్ కార్యక్రమం క్షత్రియ పేదలకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర టంక్ విష్ణు, ఉపాధ్యక్షుడు పూజారి రాజేశ్వర్, డా.విశ్వనాద్ అశోక్, మామిడి పెంటుసా, గుజరాతీ రాజేశ్వర్, కోశాధికారి దినేష్, వైద్య కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, కన్వీనర్ డా.ఆనంద్‌రావు, కార్యదర్శులు నరసింహారావు, పడాల్ గణేష్, మహిళా అధ్యక్షుడు మీనాక్షి దొండి, విశ్వనాద్ విశాల్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐపిఎస్ అధికారి డా.విశ్వనాద్ రవీందర్

అసెంబ్లీ స్పీకర్‌ను దూషించడం అప్రజాస్వామికం

నందిగామలో బిఆర్ఎస్ మాజీ మంత్రుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన దృశ్యం

నందిగామ, మార్చ్ 16, ప్రభాతవార్త : అసెంబ్లీ స్పీకర్ పట్ల అమర్యాదగా ప్రవర్తించిన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి తీరు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో దళితుడిగా ఉన్న స్పీకర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన జగదీష్ రెడ్డి దూకుడును నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు ఆధ్వర్యంలో నందిగామ పాత జాతీయ రహదారిపై మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బిఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు హల్చల్ సృష్టించారు. ధర్నాలో మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేవల్లె కుమార్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు సి నర్సింలు, చినంతర గారి మల్లేష్ , పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, సీతారాం, జ్ఞానేశ్వర్, రూప్ సింగ్, పాత్లావత్ శీను నాయక్, మంకాల శ్రీశైలం, నవపేట్ రవీందర్ గౌడ్, బొమ్మగల్ల నరసింహులు, చిందం నరసింహులు, సత్యనారాయణ గౌడ్, ఆవుల మంద శివ, కుందారం వెంకటరెడ్డి, బి జంగయ్య గౌడ్, ఏకుల అంజయ్య, కేశమోని ఆంజనేయులు, శివగళ్ళ సుమన్, సప్పిడి మహేష్, బొమ్మ గళ్ళ లింగం తో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిత్రునికి బ